




Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita



## Jagadguru Vani జగద్గురు వాణి - అనుగ్రహ భాషణం

### జీవితాన్ని ఎలా గడపాలి ?



మనం చేసిన పుణ్య కర్మ మనకు ఆహ్లాదకరమైన ప్రశాంత జీవితాన్ని ఇస్తుంది. ధర్మాన్ని అనుసరించి మనం కర్మలను ఆచరించినప్పుడు, మన పుణ్య ఫలం పెరుగుతుంది మరియు మన మనస్సు, బుద్ధి ప్రశాంతముగా ఉంటుంది. ధర్మ మార్గంలో ఉండాలంటే మనకు సాత్విక గుణం ఎంతో అవసరం. మనం చేసిన పాప కర్మ వలన కష్టాలతో, బాధలతో నిండిన జన్మ వస్తుంది. పూర్వ జన్మలలో మనం చేసిన పాప, పుణ్య కర్మలను బట్టి మనకు బాధలు, దుఃఖము మరియు సుఖము, శాంతి కలుగుతుంటాయి అని తెలుస్తుంది. మన పాప కర్మ ఫలాన్ని కొంత వరకు తగ్గించడానికి మన శాస్త్రాలలో కొన్ని పద్ధతులు ఉన్నాయి.

మనం మన శాస్త్రాలను గాఢంగా విశ్వసించకుండా, మన ఇష్టానుసారం మన జీవితాన్ని గడిపితే, మన పాప కర్మ ఫలితం రెండింతలు, మూడింతలు అయ్యి, ఆ కర్మ ఫలితాన్ని కూడా మనం అనుభవించవలసి వుంటుంది.

దీనినే శ్రీమద్భగవద్గీత లో శ్రీకృష్ణుడు మనకు వివరంగా విశదపరచియున్నారు. మనము ఈ గీతను సరైన గురువు ద్వారా నేర్చుకున్నప్పుడు, తన జీవితంలో సుఖం లేదా దుఃఖము అనుభవిస్తున్నప్పటికీ, అతని మనస్సుకు ఇవి ఏవీ అంటవు, ప్రభావితం చేయలేవు.

కావున ఈ విషయాలను మన మనస్సులో బాగా గుర్తుంచుకొని త్రికరణ శుద్ధిగా మన కర్మలు, మాటలు మరియు తెలివి ఎల్లప్పుడూ సత్ కర్మలో నిమగ్నమై ఉండేట్లు చూసుకోవాలి.

**ఏవం సంచింత్యమనసా ప్రేత్య కర్మఫలోదయం |**
**మనోవాక్కర్మభిర్నిత్యం శుభం కర్మ సమాచరేత్ ||**

జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి
జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.

తెలుగు అనువాదము - శ్రీ శ్రీ భాస్కరానంద నాథ

Source : VOJ_MARCH_2020/AB-37

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Śrī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

# నమామి భగవత్పాదం

## CHAPTER 4. INITIATION AND STUDY UNDER SRI GOVINDA BHAGAVATPADA

### అధ్యాయం 4. శ్రీ గోవింద భగవత్పాద ఆధ్వర్యంలో దీక్ష మరియు అధ్యయనం




బాల శంకరులు గురువులను వెతుక్కుంటూ కాలడిని విడిచిపెట్టారు. గురువులందరికీ గురువు, ఆచార్యులందరికీ ఆచార్యులు, మానవ రూపంలో ఉన్న పరమేశ్వరుడు, బాల శంకరులు అప్పటికి అన్ని శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించినప్పటికీ, ఒక గురువు నుండి ఉపదేశాన్ని కోరి, తన స్వీయ జ్ఞానాన్ని ఆధ్యాత్మిక గురువు ద్వారా విస్తృతంగా, పవిత్రంగా, నిర్మలమైనదిగా మరియు స్వచ్ఛమైనదిగా చేయాలని నిశ్చయించుకున్నాడు. నర్మదా నది ఒడ్డున, మాండూక్య ఉపనిషత్తుపై ప్రసిద్ధ కారిక గ్రంథాన్ని రచించిన గౌడపాదాచార్యులకు ప్రియ శిష్యులైన గోవింద భగవత్పాదాచార్యులలో తన గురువులను దర్శించినాడు.

మాధవీయ శంకర విజయము (శ్లోకము 5.91) శంకర - గోవింద భగవత్పాదుల కలయకను అందమైన శ్లోకాలతో వర్ణించినది.

తీరద్రుమాగతమరుద్విగత శ్రమః సన్ గోవిందనాథవనమధ్యతలం లులోకే |

శంసంతి యత్రతరవో వసతిం మునీనాం శాఖాభిరుజ్జ్వల మృగాజిన వల్కలాభిః || 5.91

నర్మదా నది తీరమును చేరిన బాల శంకరులు నదిలో స్నానమా చరించి, అనుష్ఠానములు పూర్తి చేసుకొని ఓ ఆశ్రమానికి చేరుకున్నారు. అక్కడ చెట్ల నుండి వేలాడుతున్న జింక చర్మం మరియు నార చీరలు చూసి అదొక ఆశ్రమమని తలంచి, లోపలికి వెళ్ళి చల్లని గాలిని ఆస్వాదించినారు. ఋషి అయిన శ్రీ గోవింద భగవత్పాదుల నివాసాన్ని చూశినారు. శ్రీ గోవింద భగవత్పాదులకు శిష్యుడయ్యి బ్రహ్మోపదేశం పొందాలని నిశ్చయించుకొని, తపోధనులైన శ్రీ గోవింద యతీంద్రులను భక్తి ప్రపత్తులతో ఇలా స్తుతించినారు.

ఉరగపతిముఖాత్ అధీత్య సాక్షాత్ స్వయమవనేర్వివరం ప్రవిశ్య యేన |

ప్రకటితమచలాతలే సయోగం జగదుపకారపరేణ శబ్ద భాష్యం ||

లోకంలో ఆదిశేషుని దగ్గర అన్ని విద్యలు నేర్చుకున్న మీరు యోగసూత్రాలు, మహాభాష్యం (వ్యాకరణ పాణిని సూత్రాలపై భాష్యం) ఇవ్వడానికి ఈ లోకానికి వచ్చారు. ఆదిశేషుడే పతంజలి, పతంజలి యే మీరుగా అవతరించారని నేను భావిస్తున్నాను.

తమఖిలగుణపూర్ణం వ్యాసపుత్రస్యశిష్యాత్ అధిగత పరమార్థం గౌడపాదాన్మహర్షేః .

అధిజిగమిషురేష బ్రహ్మసంస్థామహం త్వాం ప్రసృమరమహిమానంప్రాపమేకాంత భక్త్యా ||

ఓ గురువర్యా మీరు పూర్వ జన్మలో పతంజలి అవతారమే కాక, వేద వ్యాసుని కుమారుడైన శుక మహర్షికి, వారి శిష్యులైన శ్రీ గౌడపాధాచార్యుల వారికి, వారికి ప్రియ శిష్యులై వున్నారు. శ్రీ గౌడపాదుని ఉపదేశం ద్వారా మీరు బ్రహ్మ సాక్షాత్కారాన్ని పొందినారు. సకల సద్గుణాల భాండాగారమైన మీకు నేను నమస్కరిస్తున్నాను, బ్రహోపదేశం కోసం ప్రార్థిస్తున్నాను.

సమాధిలో లోతుగా మునిగిపోయి, అలా ప్రార్థిస్తున్న బాల శంకరుల యొక్క స్తుతి వాక్యములను విన్న శ్రీ గోవింద భగవత్పాదులు, ఆ స్థితిలో కూడా శంకరుల గొప్పతనం గురించి తెలుసుకొని, తమ సమాధి నుండి బయటపడి, 'నువ్వెవరు?' నాయనా అని అడిగారు. దీనికి బాల శంకరులు తన గొప్ప ఆధ్యాత్మిక సాధనను సూచిస్తూ ఇలా సమాధానమిచ్చాడు.

స్వామిన్నహం న పృథివీ న జలం న తేజో స్పర్శనో న గగనం న తద్గుణావా |

నాపీంద్రియాణ్యపి తు విద్ధి తతోఽవశిష్టో యః కేవలోఽస్తి పరమః సశివోఽహమస్మి ||

స్వయం ప్రబోధ జ్ఞానం చేత, పది శ్లోకాలలో (దశ శ్లోకం అని పిలుస్తారు) శంకరుని స్వంత మాటలతో కూర్చబడిన "ఆ ఒక్కటి మాత్రమే మిగిలి వుంది, అది నేనే శివుడను" అనే పల్లవితో కొనసాగుతుంది ఈ దశ శ్లోకి.

న భూమిర్నతోయం న తేజోనవాయుర్నఖంనేంద్రియం వా న తేద్ ద్వితీయం కృతః స్యాత్ నవా కేవలత్వం న చాకేవలత్వం న శూన్యం న వాశూన్యమద్వైకత్వాత్ కథం సర్వవేదాంత సిద్ధం బవీమి ||

నేను భూమిని, నీటిని, అగ్నిని, గాలిని, ఆకాశాన్ని, మరే ఇతర గుణాలను కాదు. నేను ఇంద్రియాలు కాదు, మనస్సు కూడా కాదు. నేను చైతన్యం యొక్క విభజన లేని పరబ్రహ్మ స్వరూపుడైన శివుడను.

ద్వంద్వ స్పృహతో వేదాంత శాస్త్రములో ప్రతిపాదించబడిన తత్త్వబోధతో కూడిన ఈ మాటలు విన్న ముని సంతోషించి , "మానవ రూపంలో భూమ్మీదకు వచ్చిన శివుడిగా నిన్ను నేను చూస్తున్నాను.... **స ప్రాహ శంకర స శంకర ఏవ సాక్షాత్** అని పలికి శ్రీ గోవింద భగవత్పాదులు గుహ బయట కాళ్లు చాచి పాదాలు చూపించినారు. శ్రీ శంకరులు గురువుగారి పాదాలకు పూజలు చేసి పూజించారు. తన ప్రవర్తన ద్వారా, శ్రీ శంకరుడు తన గురువు యొక్క పాదాలకు పూజ చేయడం శిష్యుని యొక్క ప్రథమ కర్తవ్యమని, గురు సేవ చేసిన తర్వాత పొందిన జ్ఞానమే నిజమైన ఫలాలను ఇవ్వగలదని లోకానికి సూచించినారు.




ఎంతో సంతోషించిన శ్రీ గోవింద భగవత్పాదులు శంకరునికి నాలుగు మహావాక్యాల ద్వారా బ్రహ్మ జ్ఞానాన్ని ఉపదేశించినారు. తదనంతరం, మహా గురువులు శ్రీ శంకరునికి వ్యాసుని వేదాంత సూత్రాలను, వేదాంత తత్త్వశాస్త్ర సారాన్ని బోధించినారు. నారాయణుడు, బ్రహ్మ, వశిష్ఠుడు, శక్తి, పరాశరుడు, వ్యాసుడు, శుకుడు, గౌడపాదుడు, గోవిందుడు, శంకరుడు .....ఇలా శంకర భగవత్పాదుల వారి గురుపరంపర కొనసాగుతుంది.

ఒకసారి నర్మదా నది ఉప్పొంగి ప్రవహిస్తున్నప్పుడు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగింది, అప్పుడు శ్రీ శంకరులు తన గురువుల యొక్క తపస్సుకు భంగం కలగకుండా, ప్రణవాన్ని ఉచ్చరిస్తూ నదిని అదుపులో ఉంచినారు. అనతికాలంలోనే శ్రీ శంకరులు గురువు వద్ద విద్యాభ్యాసం పూర్తి చేశినారు. శ్రీ గోవింద భగవత్పాదుడు తన ప్రతిభావంతుడైన శిష్యుడిని వారణాసి వెళ్ళమని కోరినాడు, అక్కడ పండితులందరూ సమావేశమై బ్రహ్మ సూత్రాలకు వ్యాఖ్యానాలు తీసుకురావాలని శ్రీ శంకరుని ఆశీర్వదించినారు.

(ఇంకా వుంది)


"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya



# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita




## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

यथाकाशो हृषीकेशो नानोपाधिगतो विभुः ।



तद्भेदाद्भिन्नवद्भाति तन्नाशे केवलो भवेत् ॥ १० ॥

యథాకాశో హృషీకేశో నానోపాధిగతో విభుః .

తద్భేదాద్భిన్నవద్భాతి తన్నాశే కేవలో భవేత్ .. 10 ..

Jagadguru Śankarācārya His Holiness Śrī Sannidhanam Śrī Srī Vidhushekhara Bhāratī Mahāswāmiji performing Pooja to Sri Sharadambal

ఆకాశము అంతటను వ్యాపించియున్నది. అయిననూ అది పాత్రలయందు, కుండలయందు, భవనముల యందు పరిమితమై యున్నది. పాత్రలు, ఉపాధులు నశించినచో అది సర్వ వ్యాపకము అగును. అలాగే పరబ్రహ్మము అయిన హృషీకేశుడు అనేక శరీర భేదముల చేత భిన్నముగా కనిపించిననూ, ఆ ఉపాధులు నశించినప్పుడు భేదములు పోయి, ఒకే ఒక శక్తి గా ప్రకాశించును.

नानोपाधिवशादेव जातिवर्णाश्रमादयः ।

आत्मन्यारोपितास्तोये रसवर्णादिभेदवत् ॥ ११ ॥

నానోపాధివశాదేవ జాతివర్ణాశ్రమాదయః .

ఆత్మన్యారోపితాస్తోయే రసవర్ణాదిభేదవత్ .. 11 ..

భూమి యొక్క గుణమును బట్టి ఒక్కొచోట ఒక్కో విధముగా నీటి యొక్క రుచి, రంగు, గుణము మారుచున్నది. అట్లే ఆత్మయందు ఏ గుణములను లేవు అయిననూ వివిధ రకములైన ఉపాధుల చేత జాతి, వర్ణాశ్రమములు ఆరోపించబడుచున్నవి

पञ्चीकृतमहाभूत-सम्भवं कर्मसञ्चितम् ।

शरीरं सुखदुःखानां भोगायतनमुच्यते ॥ १२ ॥

పంచీకృతమహాభూత-సంభవం కర్మసంచితం .

శరీరం సుఖదుఃఖానాం భోగాయతనముచ్యతే .. 12 ..

పంచ మహా భూతాలు పంచీకరణం చెంది తయారైన ఈ శరీరం, గత జన్మల లోని ప్రారబ్ధ కర్మ ఫలాలనుసరించి సుఖదుఃఖాలను జీవుడు అనుభవించటానికి క్షేత్రమై యున్నది.

(Will continue....)


**Aparokṣānubhūtī** అపరోక్షానుభూతి    తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

उक्तसाधनयुक्तेन विचारः पुरुषेण हि ।
कर्तव्यो ज्ञानसिद्ध्यर्थमात्मनः शुभमिच्छता ।। १० ।।

ఉక్తసాధనయుక్తేన విచారః పురుషేణ హి .
కర్తవ్యో జ్ఞానసిద్ధ్యర్థమాత్మనః శుభమిచ్ఛతా .. 10

సాధన చతుష్టయంతో కూడిన వాడై, సాంసారిక బంధనాల నుండి ముక్తి ని పొందాలనే శుభ సంకల్పముల తో కూడిన వాడై, జ్ఞాన ప్రాప్తి కొరకు నిరంతరం విచారణ చేయాలి .

नोत्पद्यते विना ज्ञानं विचारेणान्यसाधनैः ।
यथा पदार्थभानं हि प्रकाशेन विना क्वचित् ।। ११ ।।



నోత్పద్యతే వినా జ్ఞానం విచారేణాన్యసాధనైః .
యథా పదార్థభానం హి ప్రకాశేన వినా క్వచిత్ .. 11 ..

మోక్షమునకు సాధన అయిన ఆత్మ జ్ఞానము, నిరంతర విచారము వలనే కలుగును మరే ఇతర సాధన వలన కలగదు. ఎలనగా, సూర్యుని వెలుతురు, దీపపు వెలుతురు మొదలగు ప్రకాశము లేకుండా ఏ వస్తువులు కనిపించవు.

कोऽहं कथमिदं जातं को वा कर्ताऽस्य विद्यते ।
उपादानं किमस्तीह विचारः सोऽयमीदृशः ।। १२ ।।

కోఽహం కథమిదం జాతం కో వా కర్తాఽస్య విద్యతే .
ఉపాదానం కిమస్తీహ విచారః సోఽయమీదృశః .. 12 ..

నేను నేనెవరిని?", ఈ ప్రపంచం ఎలా సృష్టించబడింది? దాని సృష్టికర్త ఎవరు? ఈ జగత్తు ఏ పదార్థంతో తయారైంది? దానికి కారణం ఏమిటి ? అని ఇలా ఆత్మ విచారణ కొనసాగించాలి.

(Will Continue….)

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

విధి వ్రాత – గురువుల దయ    **Source: “Glimpses of Grace”**

చెన్నైకి చెందిన ఒక గొప్ప భక్తునికి  నలుగురు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారు. 15 మంది సభ్యులతో కూడిన పెద్ద ఉమ్మడి కుటుంబంలో తాను ఒక్కడే సంపాదించేవాడు కావడంతో అతను చాలా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చినది. ఇటువంటి కఠినమైన ఆర్థిక పరిస్థితి లో,  నలుగురు కుమార్తెలకు  వివాహం చేయాలంటే మాటలు కాదు, ఒక సాధారణ గృహస్థుడు ఎదుర్కొనే ఒత్తిడిని మనం అర్థం చేసుకోవచ్చును. మొదటి ఇద్దరు కుమార్తెల మధ్య, వయస్సు వ్యత్యాసం ఎక్కువగా లేనందు వలన, ఆచార్యుల వారి నుంచి  ఆశీర్వాదం తీసుకున్న తరువాత, అతను తన మొదటి కుమార్తెకు చాలా చిన్న వయస్సులోనే తగిన సంబంధాలు వెతకడం ప్రారంభించినాడు.

ఎన్నో ప్రయత్నాలు గట్టిగా చేసినప్పటికీ ఏవీ ముందుకు సాగలేదు. చూస్తుండగానే సంవత్సరాలు గడిచిపోయినాయి మరియు ఆందోళన చెందిన భక్తుడు శృంగేరి వెళ్లి తన చింతలన్నింటినీ జ్యేష్ఠ మహాసన్నిధానం వారి  పాద పద్మముల వద్ద ఉంచినాడు. బాగా నిష్ణాతులైన వేద పండితుని మార్గదర్శకత్వంలో తన ఇంట్లో 48 రోజులు చండీ పారాయణం  చేయమని ఆచార్యుల వారు  అతనికి సలహా ఇచ్చినారు  మరియు తన కుమార్తె వివాహం త్వరలోనే నిశ్చయమవుతుందని  హామీ కూడా ఇచ్చినారు. ఇప్పుడు సంఘటనల యొక్క మలుపు ఎలా తిరిగిందో చూడండి. భక్తునికి సరైన పండితుడు దొరకకపోవడంతో, చెన్నైలోని జార్జ్ టౌన్‌లో శంకర మఠం బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఒక నిర్దిష్ట గణపతి గారిని  సంప్రదించమని ఆచార్యుల వారు కోరినారు.

ఈ గణపతి గారు వాస్తవానికి భక్తునికి దూరపు చుట్టం  మరియు రెండేళ్ల క్రితం తన రెండవ కొడుకు కోసం భక్తుని  కుమార్తె యొక్క సంబంధము కోరినారు, అయినప్పటికీ అప్పుడు అది కార్యరూపం దాల్చలేదు.  భక్తుడు కూడా చెన్నైలో ఉన్నందున గణపతి గారు వెంటనే అంగీకరించి చండీ పారాయణం చేయడం ప్రారంభించినారు. చాలా రోజులు గడిచినాయి మరియు గణపతి గారు అకస్మాత్తుగా,  పెళ్లి సంబంధం చర్చలను మళ్ళీ ముందుకు తీసుకువచ్చినారు. ఈసారి ఆచార్యుల వారి అనుగ్రహం తో చర్చలు సజావుగా సాగినాయి, చండీ పారాయణం సంపూర్ణం అయ్యేలోపునే  ఆమె వివాహం కూడా నిశ్చయించబడినది. ఇందులో గమనించవలసిన అంశాలు: చెన్నైలో నిష్ణాతులైన వేద పండితులు ఎందరో వున్నారు మరియు ఆచార్యుల వారు ఎవరినైనా సూచించబడి వుండవచ్చును. అయినప్పటికీ ఆయన గణపతి గారినే  ఎందుకు ఎంచుకున్నట్లు? సంక్లిష్టమైన విధి వ్రాత లోకి గురువుల దయ వుంటే దైవ శక్తి ఎలా ప్రసరిస్తుందో చెప్పడానికి ఆచార్యుల వారే ఒక సజీవ ఉదాహరణ.


| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon’ Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It’s Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon’ Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon’ Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B Srimathi Veeramani | Chief Editor | Tirunelveli |
| K M Kasiviswanathan | Hon’ Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |